


# జనవరి JANUARY — 2025 — ఫిబ్రవరి FEBRUARY

| JANUARY | | | | | Day | FEBRUARY | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 5 | 12 | 19 | 26 | SUN ఆది | | 2 | 9 | 16 | 23 |
| | 6 | 13 | 20 | 27 | MON సోమ | | 3 | 10 | 17 | 24 |
| | 7 | 14 | 21 | 28 | TUE మంగళ | | 4 | 11 | 18 | 25 |
| 1 | 8 | 15 | 22 | 29 | WED బుధ | | 5 | 12 | 19 | 26 |
| 2 | 9 | 16 | 23 | 30 | THU గురు |  | 6 | 13 | 20 | 27 |
| 3 | 10 | 17 | 24 | 31 | FRI శుక్ర |  | 7 | 14 | 21 | 28 |
| 4 | 11 | 18 | 25 | | SAT శని | 1 | 8 | 15 | 22 |  |

THE GATEWAY


**chilukuri** HOUSING PROJECTS PVT LTD

Address:

CHILUKURI HOUSING PROJECTS PVT LTD
Chilukuri's Capital-5, D.No. 10-4-17, 4th Floor
Opp:- GVMC, Ram Nagar, Asilmetta Jn.
Visakhapatnam-530003

CALL: 9676849999
9394031222, 9154311971

www.chilukurireal.com




PEARL PALACE

Address:

CHILUKURI BRUNDAVAN ESTATES
NH-5 Boyapalem Jn. To 100ft Beach Road,
Kapuluppada, Visakhapatnam.

CALL-9394031222
9948464199, 6309738808

www.pearlpalaceresort.com


WISH YOU A SUCCESSFUL AND GLORIOUS HAPPY NEW YEAR




## మేషరాశి ఫలితములు

అశ్విని 1, 2, 3, 4 పాదములు భరణి 1, 2, 3, 4 పాదములు, కృత్తిక 1వ పాదము
మీ పేరులో మొదటి అక్షరము - చూ, చే, చో, లా, లీ, లూ, లే, లో, అ అయినచో మీది మేషరాశి

| | |
|---|---|
| ఆదాయం-2 | వ్యయం - 4 |
| రాజపూజ్యం-5 | అవమానం-7 |

ఈ రాశి వారికి ఈ సంవత్సరము గ్రహ సంచారము మిశ్రమ ఫలితము లిచ్చును. వృత్తి వ్యాపారా దులందు అనుకూలత ఉద్యోగ అభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధి కుటుంబ సభ్యుల సహకారము లభించును. మే ఉత్తరార్థము నుండి ఆర్థిక ఇబ్బందులు, వృధావ్యయ ప్రయాసలు, కలహములు, ఆస్తి నష్టం, మనస్పర్థలు, మానసిక అశాంతి కలుగ గలవు. మార్చి వరకు శని సంచారము అను కూల ఫలితములిచ్చును. మనోరథ సిద్ధి, ఆరోగ్య స్వస్థత, కుటుంబ సహకారం, నూతన ప్రయత్నములు ఫలించుట. బుద్ధి కుశలతతో ముందుకు సాగుట జరుగును. ఏప్రియల్ నుండి గ్రహస్థితి వ్యతిరేక ఫలితములిచ్చును. శనిప్రభావముచే ఆదాయమునకు మించి ఖర్చులు, కుంటుంబంలో సమస్యలు, నిరుత్సాహం, వృత్తి, ఉద్యోగాదులలో అసంతృప్తి, వ్యాపారపరంగా కష్టనష్టములు, పరిష్కారములేని సమస్యలతో దిక్కుతోచని స్థితి, విద్యార్థులు అధిక శ్రమ చేసిన గాని ఫలితము పొందజాలరు. రాజకీయ వ్యవహారములలో రాణింపు ఉండును. రాహు కేతువుల సంచారము గూడ శుభా శుభములను కలుగజేయును. వ్యవహార విజయం, అవకాశాలు కలిసి వచ్చును. సంఘ గౌరవము, అధికారులతో విభేదాలు, రోగపీడ, స్థాన చలనం ఏర్పడును. సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆరాధన, ఈశ్వరారాధన, అభిషేకము జరిపించుకొనుట మంచిది.



## వృషభరాశి ఫలితములు

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి 1, 2, 3, 4 పాదములు, మృగశిర 1, 2 పాదములు
మీ పేరులో మొదటి అక్షరము - ఈ,ఊ,ఏ,ఓ,వా,వీ,వూ,వే,వో అయినచో మీది వృషభరాశి

| | |
|---|---|
| ఆదాయం-11 | వ్యయం-5 |
| రాజపూజ్యం-1 | అవమానం-3 |

ఈ రాశి వారికి ఈ సంవత్సరము గురు సంచారము శుభాశుభములను కలుగజేయును. శుభ కార్యాచరణ, వృత్తి, ఉద్యోగ, వ్యాపారాదులందు అనుకూలత, ఋణ విముక్తి కుటుంబంలో సుఖశాంతులు ఉండును. గ్రహస్థితి ప్రతికూలముగా ఉన్నప్పుడు వృధావ్యయ ప్రయాసలు, నీచ కార్యాశక్తి, ఆప్తులతో అభిప్రాయ భేదములు, వృత్తిపరంగా ఇబ్బందులు, అధికారుల నిర్లక్ష్యమునకు లోనగుట, మనోక్లేశము ఏర్పడును. శని సంచారము కూడా మార్చి వరకు ప్రతికూలతను తదుపరి అనుకూలతను కలుగజేయును. కార్యభంగం ఇంటా బయట విరోధములు, ప్రతీ పనికి ఆటంకములు కష్ట నష్టములు, అభివృద్ధి కుంటుపడును. రాహుకేతువుల సంచారము మిశ్రమ ఫలితములిచ్చును. కుటుంబంలో సుఖశాంతులు, సంఘ గౌరవం, నూతన ప్రయత్నములు అనుకూలించును.

వ్యవహార జయం, ఆర్థికంగా సంతృప్తి, వస్తు, వాహన ప్రాప్తి నూతన పరిచయములు, సుఖ సంతోషములు మెలుకువలను పాటిస్తే రాణింపు ఉండి, సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది. శరీర సంబంధ బాధలు, స్త్రీ మూలక సమస్యలు, ప్రతీ పనికి ఆటంకాలు, ఏ పని ముందుకు సాగక గందరగోళ పరిస్థితులు సరియైన ఆలోచనలేక ఇబ్బందులు సంభవించును. విద్యార్థులు వందశాతం కృషి చేయవలసి ఉంది. రాజకీయంగా ఒడిదుడుకులుండును. అమ్మవారికి కుంకుమార్చన, లలితాస్తోత్ర పఠనం శుభము కల్గించును.



## మిథునరాశి ఫలితములు


మృగశిర 3, 4 పాదములు, ఆరుద్ర 1, 2, 3, 4 పాదములు, పునర్వసు 1, 2, 3 పాదములు
మీ పేరులో మొదటి అక్షరము - కా, కీ, కూ, ఘం, జ్ఞ, ఛ, కే, కో, హా అయినచో మీది మిథునరాశి

| | |
|---|---|
| ఆదాయం -14 | వ్యయం - 2 |
| రాజపూజ్యం-4 | అవమానం-3 |

ఈ రాశి వారికి ఈ సంవత్సరము నిరాశజనకంగా ఉండును. వృత్తి, ఉద్యోగ, వ్యాపారములందు ప్రతికూల పరిస్థితులు, ఆరోగ్యభంగము, ఫలితములీయని ప్రయత్నములు, వృధా వ్యయ ప్రయాసలు, తొందరపాటు నిర్ణయముల కారణంగా ఇబ్బందులు, అధికారుల ఒత్తిడి కారణంగా అశాంతి, ఆర్థికపరంగా లోటు ఈ విధమైన సమస్యల తరువాత కొంత అనుకూలత ఉండును. ఆప్తుల సహాయ సహకారములు, చేయు ప్రయత్నముల ఫలించును. ఆర్థిక లబ్ధి, నూతన వస్తు, వాహన ప్రాప్తి ఉండును. శుభకార్యాచరణ జరుగగలదు.

శని సంచారము కూడ వ్యతిరేక ఫలితములిచ్చును. రాహు, కేతు సంచారము కూడ చాలా వరకు ఇబ్బందులు తెచ్చి పెట్టును. ఊహకందని ఇబ్బందులు, గౌరవ హాని, ఉద్యోగ భంగం, ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, వ్యవహారపరంగా నష్టాలు, కుటుంబపరంగా సమస్యలు, ప్రమాదాలు, వ్యవహారపరంగా నష్టాలు, కుటుంబపరంగా, సమస్యలు, మానసిక అశాంతి, వృత్తిపరంగా చిక్కులు, ఏ పని సరిగా చేయలేక అవమానములు పాలగుదురు. విద్యార్థుల ఉత్తీర్ణత సామాన్యముగా ఉండును. రాజకీయపరంగా అంత కలసిరాదు. విష్ణుసహస్ర నామ స్తోత్రం, దుర్గాదేవి ఆరాధన చేసిన కొంత ఉపశమనము కలుగగలదు.



| మార్చి MARCH | | | | | ఓం 2025 卐 | | ఏప్రిల్ APRIL | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 30 | 2 | 9 | 16 | 23 | SUN ఆది | | 6 | 13 | 20 | ● 27 |
| 31 | 3 | 10 | 17 | 24 | MON సోమ | | 7 | 14 | 21 | 28 |
| | 4 | 11 | 18 | 25 | TUE మంగళ | 1 | 8 | 15 | 22 | 29 |
| | 5 | 12 | 19 | 26 | WED బుధ | 2 | 9 | 16 | 23 | 30 |
| | 6 | 13 | 20 | 27 | THU గురు | 3 | 10 | 17 | 24 | |
|  | 7 | ○ 14 | 21 | 28 | FRI శుక్ర | 4 | 11 | 18 | 25 | |
| 1 | 8 | 15 | 22 | ● 29 | SAT శని | 5 | ○ 12 | 19 | 26 | |


SITE OFFICE




PEARL PALACE




CALL-9394031222, 9154311971, 9948464199 www.chilukurireal.com | www.pearlpalaceresort.com

## కర్కాటకరాశి ఫలితములు

| ఆదాయం-8 | వ్యయం-2 |
|---|---|
| రాజపూజ్యం-7 | అవమానం-3 |

పునర్వసు 4వ పాదము, పుష్యమి 1,2,3,4 పాదములు, ఆశ్లేష 1,2,3,4 పాదములు
మీ పేరులో మొదటి అక్షరము - హీ, హు, హే, హో, డా, డీ, డూ, డే, డో అయినచో మీది కర్కాటకరాశి

ఈ రాశి వారికి ఈ సంవత్సరము శుభాశుభ మిశ్రమంగా ఉండును. లాభమందు గురు సంచారము వలన మనశ్శాంతి, కార్య జయము, సుఖ సౌఖ్యములు, అధికారుల మన్నన, ప్రభుత్వ పురస్కారములు లభించగలవు. మే ఉత్తరార్థము నుండి ఋణ బాధలు, ఆరోగ్యభంగము, స్థాన చలనము, ఆర్థిక సమస్యలు, అపనిందలపాలగుట, వృథా వ్యయ ప్రయాసలు, అశాంతి, ఆందోళన కలుగును. శనిమూర్తి మంతముచే కొంత అనుకూలమైనను అష్టమ సంచారము ఇబ్బందులు కలుగజేయును.

ఆప్తులతో విభేదాలు, గౌరవ హాని, కష్టనష్టాలు ఎటు చూసినా విపత్కర పరిస్థితులు, ఒత్తిడులు, వంచనకు గురి అగుట, మనో చాంచల్యం అధికారుల ఆగ్రహమునకు గురి అగుట, ఆదాయానికి మించిన ఖర్చులు, వ్యాపాల, వ్యవహారాదులలో నష్టాలు, సమస్యలు, ఇంటా బయటా సమస్యలతో విరక్తి, భయాందోళనలు కల్గును. ద్వితీయంలో కేతు సంచారము కొంత అనుకూలించును. కుటుంబంలో సుఖ శాంతులు, ఆరోగ్య స్వస్థత, సంఘ గౌరవం, ప్రయత్న కార్యసిద్ధి కలుగును. మీ నోటి దురుసు మీకు నష్టాన్ని కల్గిస్తుంది. విద్యార్థులకు కఠిన శ్రమ అవసరము. రాజకీయముగా ప్రతిష్టంభనలు ఏర్పడును. సూర్యస్తుతి, శివరాధన, అభిషేకము చేసిన శుభము కల్గును.

## సింహరాశి ఫలితములు

| ఆదాయం-11 | వ్యయం-11 |
|---|---|
| రాజపూజ్యం-7 | అవమానం-6 |

మఖ 1,2,3,4 పాదములు, పుబ్బ 1,2,3,4, పాదములు, ఉత్తర 1వ పాదము
మీ పేరులో మొదటి అక్షరము - మా, మీ, మూ, మే, మో, టా, టీ, టూ, టే అయినచో మీది సింహరాశి

ఈ రాశి వారికి ఈ సంవత్సరము అంత అనుకూలముగా ఉండదు. గురు సంచారము మధ్యలో కొంత శుభము చేకూర్చినను, మొదట, చివర కూడ ఇబ్బందులు కలుగజేయును. కుటుంబంలో సఖ్యత, కార్యసిద్ధి, గౌరవ మర్యాదలు, కృషికి గుర్తింపు, అధికారుల మన్నన చేకూరును. ఆర్థిక సమస్యలు, అందరితో తగాదాలు, ఏ ఫలితము ఈయని వ్యయ ప్రయాసలు, భయాందోళనలు, స్థాన చలనం, ఆరోగ్య భంగం, ఆదాయానికి మించిన ఖర్చులతో అప్పులు, మోసములకు లోనగుట, అపనిందలు, అవమానములు కల్గును. శని, రాహు, కేతువుల సంచారము కూడ గోచార రీత్యా అశుభ కారకము, ఏ పని కలిసిరాక ఆందోళన, సహాయ సహకారములు అందక దిక్కుతోచనిస్థితి, కుటుంబంలో అనైక్యత, భయాందోళన, వృథా ప్రయాణములు, ఆప్తులతో విరోధములు, అధికారుల నుండి ఒత్తిడి, ఎటు చూసిన సమస్యలతో ఇబ్బంది కల్గును.

మే 20 వరకు కేతువు కొంత మేలు కల్గించును. ఆర్థిక భరోసా, కుటుంబంలో సుఖ శాంతులు, సంఘ గౌరవం, చేసే ప్రయత్నానికి సానుకూల ఫలితం ఉంటుంది. మీ సేవా గుణము రాజకీయంలో మిమ్మలను గౌరవ స్థానములో నిలబెట్టును. విద్యార్థులు కృషి లోపం లేకుండా శ్రమించవలెను. సూర్యారాధన, సూర్య స్తుతి, శివ దర్శనం, శుభమును కలుగజేయును.



## ఉగాది వసంతం తేది:30-3-2025

[illegible]



# మే MAY — 2025 — జూన్ JUNE

| May | May | May | May | May | Day | June | June | June | June | June |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | 4 | 11 | 18 | 25 | SUN ఆది | 1 | 8 | 15 | 22 | 29 |
| | 5 | 12 | 19 | 26 | MON సోమ | 2 | 9 | 16 | 23 | 30 |
| | 6 | 13 | 20 | 27 | TUE మంగళ | 3 | 10 | 17 | 24 | |
| | 7 | 14 | 21 | 28 | WED బుధ | 4 | 11 | 18 | 25 | |
| 1 | 8 | 15 | 22 | 29 | THU గురు | 5 | 12 | 19 | 26 | |
| 2 | 9 | 16 | 23 | 30 | FRI శుక్ర | 6 | 13 | 20 | 27 | |
| 3 | 10 | 17 | 24 | 31 | SAT శని | 7 | 14 | 21 | 28 |  |


60' WIDE ROADS




MANDUVA LOGILI




CALL- 9394031222, 9154311971, 9948464199 www.chilukurireal.com | www.pearlpalaceresort.com



# కన్యరాశి ఫలితములు

ఉత్తర 2,3,4వ పాదములు, హస్త 1,2,3,4 పాదములు, చిత్త 1,2, పాదములు
మీ పేరులో మొదటి అక్షరము - టో, పా,పి,పూ,షం,ణా,ఠా,పే,పో అయినచో మీది కన్యారాశి

| | |
|---|---|
| ఆదాయం-14 | వ్యయం-2 |
| రాజపూజ్యం-6 | అవమానం-6 |

ఈ రాశి వారికి ఈ సంవత్సరము చాలా వరకు అనుకూలము. మధ్యలో గురు సంచారము కొంత వ్యతిరేక ఫలితములిచ్చినను సంవత్సరారంభమున, చివర మంచిని కలుగజేయును. సంఘంలో పేరు ప్రఖ్యాతులు, ఉద్యోగాభివృద్ధి, ఆర్థికంగా వృద్ధి, కుటుంబ సౌఖ్యం, స్థిరాస్తుల వృద్ధి, అధికారుల మెప్పు, పురస్కారములు, చేయు ప్రయత్నములందు సానుకూల ఫలితములు కలుగజేయును. మధ్యలో ఆర్థిక సమస్యలు భయాందోళనలు, వృధా వ్యయ ప్రయాసలు, మనస్పర్థలు, స్థాన చలనము ఏర్పడగలవు. శనిమూర్తిమంతముచే కొంత ఇబ్బంది కల్గించినను ఈట సంచారము అనుకూలించును. ఆర్థికాభివృద్ధి కల్గి ఆర్థిక సమస్యల నుండి బయటపడుదురు. స్థిరాస్తుల వృద్ధి కల్గిను. నూతన గృహప్రాప్తి, వృత్తి, ఉద్యోగాదులందు అభివృద్ధి, కుటుంబంలో సుఖ సంతోషములు కల్గును, రాహు కేతు సంచారము కూడ శుభాశుభమిశ్రమముగా ఉండును.

ఆరోగ్య భంగం, కుటుంబ కలహములు, అనవసరపు ఖర్చులు, మానసిక అశాంతి, వృత్తి, ఉద్యోగాదులకు భంగం, కార్య నాశనం, ఆర్థికంగా నష్టం, అందరితో విభేదాలు ఏర్పడును. మూర్తి మంతముచే శుభ పరిణామములు కల్గించును. కాలం అనుకూలమై నిలిచిపోయిన పనులన్నియు పూర్తగును. సమయానుకూలమైన ఆలోచనలతో చేయు పనులు లాభిస్తాయి. రాజకీయంగా పుంజుకుంటారు. విద్యార్థులు మంచిఫలితములు సాధించగలరు. విష్ణుస్తుతి, లక్ష్మీ స్తోత్రము, హనుమాన్ చాలీసా పారాయణ చేసుకొనిన శుభము కల్గును.




# తులారాశి ఫలితములు

చిత్త 3,4 పాదములు, స్వాతి 1,2,3,4 పాదములు విశాఖ 1,2,3, పాదములు
మీ పేరులో మొదటి అక్షరము - రా,రి,రూ,రే,రో,త,తి,తూ,తే అయినచో మీది తులారాశి

| | |
|---|---|
| ఆదాయం -11 | వ్యయం - 5 |
| రాజపూజ్యం-2 | అవమానం-2 |

ఈ రాశి వారికి ఈ సంవత్సరము శుభాశుభ మిశ్రమముగా ఉండును. గురు సంచారము మేలు కీడులను కల్గించును. స్థిరాస్తులు వృద్ధి, శుభకార్యచరణ, ఉద్యోగోన్నతి, సంఘ గౌరవం, కుటుంబ సౌఖ్యం, అన్ని విధముల కలసివచ్చును. కష్టార్జీతమును నష్టపోవుట స్థిర, చరాస్తుల దుర్వినియోగం, ఋణ బాధలు, మనో వైకల్యము, వృథా ప్రయాసలు భయాందోళనలు, అందరితో విరోధములు, స్థానభ్రంశము, సమయస్ఫూర్తితో వ్యవహరింపక సమస్యలు, చికాకులు ఏర్పడును. శని మూర్తిమంతముచే అనుకూలుడైనను శని సంచారము చెడును కల్గించును.

ప్రతి పనికి ఆటంకములు, ఆప్తులత విరోధములు స్థిరాస్తుల గూర్చి పేచీలు, దావాలు, నీచ సాంగత్యము, గౌరవ హాని, కష్టనష్టములు కల్గును. రాహుకేతు సంచారము చాలా వరకు కలిసివస్తుంది, ఆదాయ వృద్ధి, కుటుంబ సౌఖ్యం సమస్యలు పరిష్కారం, బుద్ధి చాతుర్యంతో అన్నింటా ముందడుగు, మిత్ర లాభం, సుఖ సంతోషములు, వ్యవహారజయం, గౌరవ మర్యాదలు పెరుగును, వృథా ఖర్చులు, అధికారులతో విభేదాలు, సమయానికి డబ్బు అందక సమస్యలు, ఆరోగ్య భంగము, ఎదురు దెబ్బలు లాంటి సమస్యలు కూడ ఉండగలవు. విద్యార్థులకు సామాన్యముగా ఉండును. రాజకీయవరంగా అనుకూలించును. దత్త పారాయణం, అమ్మవారికి కుంకుమార్చన జరిపించిన శుభములు కలుగును.



# అక్షయ తృతీయ

## 30-04-2025





అక్షయ తృతీయ రోజున చేసిన పని అక్షయం..., ఉద్యోగ్యరంగా ... [illegible]

[illegible]



జూలై JULY

ఓం 2025

ఆగష్టు AUGUST

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | 6 | 13 | 20 | 27 | SUN ఆది | 30 | 3 | 10 | 17 | 24 |
| | 7 | 14 | 21 | 28 | MON సోమ | | 4 | 11 | 18 | 25 |
| 1 | 8 | 15 | 22 | 29 | TUE మంగళ | | 5 | 12 | 19 | 26 |
| 2 | 9 | 16 | 23 | 30 | WED బుధ | | 6 | 13 | 20 | 27 |
| 3 | ○ 10 | 17 | ● 24 | 31 | THU గురు | | 7 | 14 | 21 | 28 |
| 4 | 11 | 18 | 25 | | FRI శుక్ర | 1 | 8 | 15 | 22 | 29 |
| 5 | 12 | 19 | 26 | | SAT శని | 2 | ○ 9 | 16 | ● 23 | 30 |


CENTRAL PARK

MULTIPLE FUNCTION HALLS











CALL-9394031222, 9154311971, 9948464199 www.chilukurireal.com | www.pearlpalaceresort.com



## వృశ్చికరాశి ఫలితములు

విశాఖ 4వ పాదము అనూరాధ 1,2,3,4 పాదములు, జ్యేష్ఠ 1,2,3,4 పాదములు
మీ పేరులో మొదటి అక్షరము - తో,నా,నీ,నూ,నే,నో,యా,యి,యు అయినచో మీది వృశ్చికరాశి

| | |
|---|---|
| ఆదాయం-2 | వ్యయం-14 |
| రాజపూజ్యం-5 | అవమానం-2 |

ఈ రాశి వారికి గురు సంచారము శుభా శుభములను కలుగజేయును. శుభకార్యాచరణ, ధనాదాయం పెరుగుట, స్థిరాస్థుల వృద్ధి, సంఘంలో గుర్తింపు, పేరు ప్రతిష్ఠలు, స్థిరమైన సమయానుకూలమైన నిర్ణయములతో లబ్ధిని పొందుదురు. ఆస్తినష్టం, ఋణ బాధలు, అధికారుల వలన ఇబ్బందులు, అసహనము, అధైర్యములతో మనో నిబ్బరమును కోల్పోదురు. శని, రాహువుల సంచారము ప్రతికూల ఫలితములిచ్చును. ఆర్థిక ఇబ్బందులు, ఆరోగ్యహాని, గౌరవ భంగము, ఆకస్మిక సమస్యలతో అశాంతి, కుటుంబ కలహాలు, స్త్రీ కారక సమస్యలు, ఇంటా బయటా వ్యతిరేక పరిస్థితులు, అనుకున్న ఏ పని ఫలితం లేకపోవుట, అధిక శ్రమలతో సతమత మగుదురు. కేతు సంచారము కొంత అనుకూలించును.

ఖచ్చితమైన జాగ్రత్తలు తీసుకుంటే సమస్యల నుండి బయటపడి వృత్తి, వ్యాపారాదులలో రాణింతురు. ఆర్థిక సంతృప్తి, అవకాశములు కలిసి వచ్చి నూతన ప్రయత్నములు ఫలిస్తాయి. పెద్దవారితో సంబంధం అనుకూలించి పలపతి పెరుగును, రాజకీయంగా ఎదుగుదల ఉండును. విద్యార్థులు మంచి ఫలితములకై శ్రద్ధ వహించవలెను. శివారాధన, దక్షిణామూర్తి స్తోత్రం, సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజ, అభిషేకము జరిపించుకొనిన శుభము కల్గును.



## ధనుస్సురాశి ఫలితములు

మూల 1,2,3,4 పాదములు, పూర్వాషాఢ 1,2,3,4 పాదములు, ఉత్తరాషాఢ 1వ పాదము
మీ పేరులో మొదటి అక్షరము - యే, యో, బా, బీ, బూ, ధా, భా,ఫా,డా,బే అయినచో మీది ధనుస్సురాశి

| | |
|---|---|
| ఆదాయం-5 | వ్యయం-5 |
| రాజపూజ్యం-1 | అవమానం-5 |

ఈ రాశి వారికి ఈ సంవత్సరము మిశ్రమ ఫలితములుండును. ఆర్థికంగా వృద్ధి, శుభ కార్యాచరణ, కుటుంబంలో సుఖ సంతోషములు, వ్యవహారములందు జయము, పేరు ప్రఖ్యాతులు, కార్యసిద్ధి, కల్గును. కష్టార్జితమును నష్టపోతారు, ఆస్తినష్టం ఋణబాధలు, మనోవ్యాకులత, చోర, అగ్ని భయములు, స్థాన చలనము, వృత్తి ఉద్యోగాదులందు అడ్డంకులు ఏర్పడును, ఏప్రియల్ నుండి అర్థష్టమ శని ప్రభావముచే సమస్యలేర్పడును. తృతీయంలో శని అనుకూల ఫలితమీయగలడు. అన్నింటా సానుకూల పరిణామాలు, వ్యాపారపరంగా వృద్ధి, కుటుంబ సౌఖ్యం, ఇష్ట కార్యసిద్ధి కలుగును.

రాహు కేతువుల సంచారము అంత అనుకూల ఫలితమీయదు. అనుకోని చిక్కులు, సమస్యలతో మనో వేదన, బంధుమిత్రులతో విభేదాలు గౌరవ హాని తలపెట్టిన పనులు ముందుకు సాగక, రకరకాల ఒత్తిళ్ళతో అశాంతి, స్థానభ్రంశము, స్త్రీ మూలక సమస్యలు, మనోనిబ్బరం కోల్పోతారు, వ్యాపార వ్యవహారాదులందు నష్టాలు, వృథా వ్యయ ప్రయాసలు, రాజ్యస్థానములో ఉన్న కేతువు కొంత అనుకూలుడు. సహనంతో ఉండి తగిన నిర్ణయములతో ముందుకు సాగి సమస్యల నుండి బయటపడగలరు. ఆర్థికంగా పుంజుకుంటారు. ప్రయత్నాలు మంచి ఫలితమీయగలవు. పదిమందిలో గుర్తింపు పొందుదురు. రాజకీయంగా ఎత్తు పల్లాలు ఉంటాయి. విద్యార్థులు శ్రద్ధ వహించిన మంచి ఫలితము పొందగలరు. దత్త ఆరాధన, స్తుతి, ఈశ్వరునికి అభిషేకము, ఆంజనేయస్వామికి అర్చన చేసిన శుభము కల్గును.

# వరలక్ష్మీ వ్రతం 08-08-2025

**నమస్తేస్తు మహామాయే శ్రీపీఠే సుర పూజితే, శంఖ చక్ర గదా హస్తే మహాలక్ష్మీ నమోస్తుతే**



మహామాయాస్వరూపిణి, శ్రీపీఠవాసిని, దేవతలు నిరంతరం సేవించే లోకమాత, శంఖ, చక్ర, గదల్ని ధరించిన మహాలక్ష్మీదేవి అష్టైశ్వర్య ప్రదాయిని, అష్ట సంపదల్ని అందించే జగన్మంగళదాయిని. అష్టైశ్వర్యాల్ని కలుగజేసే అష్టలక్ష్మి రూపాన్నే వరలక్ష్మి దేవిగా మనం ఆరాధిస్తాం. భక్తితో పూజించిన వారికి, కొలిచిన వారికి కొంగు బంగారమై వరాలిచ్చే మహాలక్ష్మి వరలక్ష్మి.

శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఓ ఆచారంగా వస్తోంది. అది కేవలం ఆచారమే కాదు, దీని వెనుక ఎన్నో పురాణ గాథలున్నాయి. స్కంద పురాణంలో పరమేశ్వరుడు వరలక్ష్మీవ్రతం గురించి పార్వతీదేవికి వివరించిన వైనం ఉంది. లోకంలో స్త్రీలు సకల సౌభాగ్యాలతో పుత్రపౌత్రాదులతో తులతూగేందుకు వీలుగా ఏదైనా ఓ వ్రతాన్ని సూచించమని పార్వతీదేవి అడిగినప్పుడు కోరుతుంది. అప్పుడు శంకరుడు గిరిజకు వరలక్ష్మీ వ్రత మహాత్మ్యాన్ని వివరించినట్లు చెబుతారు. అదే సందర్భంలో శివుడు ఆమెకు చారుమతీదేవి వృత్తాంతాన్ని తెలియజేశాడంటారు. భర్తపట్ల ఆదరాన్ని, అత్తమామల గౌరవాన్ని ప్రదర్శిస్తూ చారుమతి ఉత్తమ ఇల్లాలుగా తన బాధ్యతల్ని నిర్వహిస్తూ ఉండేది. మహాలక్ష్మీదేవి పట్ల ఎంతో భక్తిశ్రద్ధలు కలిగిన చారుమతి, అమ్మవార్ని ప్రతిరోజు శ్రద్ధగా పూజిస్తుండేది. ఆ మహాపతివ్రత పట్ల వరలక్ష్మీ దేవికి అనుగ్రహం కలిగి, స్వప్నంలో ఆమెకు సాక్షాత్కరిస్తుంది. శ్రావణ శుద్ధ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం తనను ఆరాధిస్తే కోరిన వరాలన్ని ఇస్తానని ఆమెకు దేవదేవి అభయమిస్తుంది. అమ్మ ఆదేశానుసారం వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించి చారుమతి సమస్త సిరిసంపదల్ని అందుకుందని చెబుతారు. గొప్ప విశిష్టతగలదని పురాణ కథనం దాంతో పార్వతీదేవి కూడా ఆ వ్రతాన్ని ఆచరించి వరలక్ష్మీ కృపకు పాత్రురాలైందని చెబుతారు.

అష్టలక్ష్ముల్లో వరలక్ష్మీ దేవికి ఓ ప్రత్యేకత ఉందంటారు. మిగిలిన లక్ష్మీ పూజలకంటే వరలక్ష్మీ పూజ శ్రేష్ఠమని శాస్త్ర వచనం. శ్రీహరికి ఇష్టమైన, పైగా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణమాసంలో వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయంటారు. సర్వమంగళ సంప్రాప్తి కోసం సకలాభీష్టాలకోసం, నిత్య సుమంగళిగా తాము వర్ధిల్లాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు. దక్షిణ భారతదేశంలో ఈ వరలక్ష్మీ వ్రతాన్ని వివిధ సాంప్రదాయాల్లో ఆచరిస్తారు. ఎవరు ఏ పద్ధతులు పాటించినా శ్రీ లక్ష్మీ కొలిచే తీరు మాత్రం అందరికీ ఒక్కటే! సకల శుభంకరమైన సన్మంగళదాయకమైన వరలక్ష్మీదేవి పూజ జగదానందకరమైనదని ఋష్యులందరి ప్రగాఢ విశ్వాసం.



# సెప్టెంబర్ SEPTEMBER — ఓం 2025 — అక్టోబర్ OCTOBER

## September 2025

| Day | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది | [illegible] | 7 | 14 | 21 | 28 |
| MON సోమ | 1 | 8 | 15 | 22 | 29 |
| TUE మంగళ | 2 | 9 | 16 | 23 | 30 |
| WED బుధ | 3 | 10 | 17 | 24 | [illegible] |
| THU గురు | 4 | 11 | 18 | 25 | |
| FRI శుక్ర | 5 | 12 | 19 | 26 | |
| SAT శని | 6 | 13 | 20 | 27 | |

## October 2025

| Day | | | | | |
|---|---|---|---|---|---|
| SUN ఆది | [illegible] | 5 | 12 | 19 | 26 |
| MON సోమ | | 6 | 13 | 20 | 27 |
| TUE మంగళ | | 7 | 14 | 21 | 28 |
| WED బుధ | 1 | 8 | 15 | 22 | 29 |
| THU గురు | 2 | 9 | 16 | 23 | 30 |
| FRI శుక్ర | 3 | 10 | 17 | 24 | 31 |
| SAT శని | 4 | 11 | 18 | 25 | [illegible] |


**SWIMMING POOL** **SPACIOUS ROOMS**






CALL-9394031222, 9154311971, 9948464199 www.chilukurireal.com | www.pearlpalaceresort.com



## మకరరాశి ఫలితములు

ఉత్తరాషాఢ 2,3,4 పాదములు, శ్రవణం 1,2,3,4 పాదములు, ధనిష్ఠ 1,2 పాదములు
మీ పేరులో మొదటి అక్షరము - భో, జా, జి, జూ, జే, జో, ఖా, గా, గీ అయినచో మీది మకరరాశి

| | |
|---|---|
| ఆదాయం-8 | వ్యయం-14 |
| రాజపూజ్యం-4 | అవమానం-5 |

ఈ రాశి వారికి ఈ సంవత్సరము శుభాశుభమిశ్రమముగా ఉండును. ఆర్థికాభివృద్ధి, శుభకార్యాచరణ, కుంటుంబంలో సుఖ సంతోషాలు, వ్యవహార విజయం, సంఘ గౌరవం, పదిమందిలో గుర్తింపు ఆధిపత్యం, బుద్ధి కుశలత ఉంటాయి. సమస్య లేర్పడినా సమర్ధతతో పరిష్కారించుకోగలరు. స్థాన చలనము, ఆరోగ్యభంగము కలుగును. శని సంచారము అకారణ విరోధములు, కార్యవిదంబనము, ఆర్థిక సంక్షోభం అనుకున్న ప్రతి పనికి ఆటంకములు కల్గించును. రాహు కేతువులు మూర్తి మంతముగా అనుకూల ఫలితములను ఇచ్చినను. రాహు కేతు భాగ్య, అష్టమ స్థాన సంచారములు వ్యతిరేకముగా ఉండును.

కుటుంబంలో సంతోషాలు, సంఘంలో పలుకుబడి, గౌరవము, యత్నకార్యసిద్ధి ఉండును, అనుకోని సమస్య లేర్పడి ఇబ్బందులు గౌరవహాని, ఆప్తులతో విభేదాలు, వృధా వ్యయ ప్రయాసలు, మోసములకు లొంగిపోవుట. ఏ పని నిలకడగా చేయలేక అవమానములు, వ్యాపార వ్యవహారాదులలో నష్టం, రకరకాల ఒత్తిడులతో అస్థిమితం. రకరకాల సమస్యలతో విరక్తి రాజకీయంగా సమస్యల వలయంలో ఉంటారు. విద్యార్థులు ఉత్తీర్ణత సామాన్యముగా ఉండును. ఈశ్వర దర్శనము, అభిషేకములు, శనిస్తోత్ర పఠనము చేసిన శుభము కల్గును.




## కుంభరాశి ఫలితములు

ధనిష్ఠ 3,4 పాదములు, శతభిషం 1,2,3,4 పాదములు, పూర్వాభాద్ర 1,2,3 పాదములు
మీ పేరులో మొదటి అక్షరము : గూ, గే, గో, సా, సీ, సు, సే, సో, దా అయినచో మీది కుంభరాశి

| | |
|---|---|
| ఆదాయం 8 | వ్యయం 14 |
| రాజపూజ్యం 7 | అవమానం 5 |

ఈ రాశి వారికి ఈ సంవత్సరము సామాన్యముగా ఉండును. ధనభావము, అకారణ కలహములు, విరోధములు, స్థిరాస్తుల నష్టం, రాబడిని మించిన ఖర్చులు స్థానచలనము, ఆరోగ్య సమస్యలు, మనోవేదన, గురుని పంచమ స్థాన సంచారము కొంత అనుకూలించును. ఆర్థిక పురోభివృద్ధి, శుభకార్యాచరణ కుటుంబంలో సుఖ సంతోషములు, వ్యవహార జయం, సంఘ గౌరవం, సమస్యలకు చాకచక్యంగా పరిష్కరించుకోగలరు. జన్మంలో శని అరిష్ట కారకుడు.

ఆరోగ్య భంగం, అవకాశాలు అన్నీ చేజారిపోవును. అకారణంగా విరోధములు, అపకీర్తి, ఆదాయానికి మించిన వృధా వ్యయము, మనోవేదన కలుగును, రాహుకేతువుల సంచారము చాలా వరకు ప్రతికూలము. వృథా ప్రయాణములు, ఖర్చులు ధనహాని, భయాందోళనలు, కుటుంబంలో అశాంతి, ఉద్యోగ, వృత్తి, వ్యాపారాదులందు ఒడిదుడుకులు మోసములకు లోనగుట, ఇంటా బయటా సమస్యలతో మానసిక దౌర్బల్యము. అధికారుల ఒత్తిడి, ఇబ్బందులను కలుగ చేయును. ద్వితీయంలో రాహువు కొంత శుభకారకుడగును. ఏ ప్రయత్నం చేసినా కలిసి వస్తుంది. సంఘ గౌరవం, ఆరోగ్య స్వస్థత, ఆర్థిక సంతృప్తి, కుటుంబంలో సుఖ సంతోషాలు, వ్యక్తిగా గుర్తింపు ఉండును. రాజకీయములలో ఒత్తిళ్లకు లోనగుదురు. విద్యార్థులు దృఢ సంకల్పముతో కష్టపడి చదివిన గాని ఫలితము పొందలేరు. ఈశ్వరస్తుతి, ఆరాధన, శనికి తైలాభిషేకము శివ దర్శనము శుభము నీయగలదు.



## మీనరాశి ఫలితములు

పూర్వాభాద్ర 4వపాదం, ఉత్తరాభాద్ర 1,2,3,4 పాదములు, రేవతి 1,2,3,4 పాదములు
మీ పేరులో మొదటి అక్షరము - ది, దు, శ్యం, ఝా, థా, దే, దో, చా, చి అయినచో మీది మీనరాశి


| | |
|---|---|
| ఆదాయం-5 | వ్యయం-5 |
| రాజపూజ్యం-3 | అవమానం-1 |

ఈ రాశి వారికి ఈ సంవత్సరము సామన్యముగా ఉండును. గురుసంచార ఫలితముగా ఆదాయమునకు మించిన ఖర్చులు, ఆస్తి నష్టం, స్థానచలనం, అధికారులతో తగాదాలు వస్తు నష్టం, అకారణ వైరములు, వృథా వ్యయ ప్రయాసలు ఆర్థిక సమస్యలు మనోవేదన కల్గును. గురుని, పంచమ స్థాన సంచారము శుభమనిచ్చును. శుభ కార్యాచరణ, ఆదాయ వృద్ధి, వ్యవహార విజయం, సంఘ గౌరవం, కుటుంబంలో సానుకూలత పేరు ప్రతిష్టలు, కల్గును. వ్యయంలో శని కష్టనష్టములను కలుగజేయును. వృత్తి, వ్యాపారములు కుంటుపడును. ఏ పని కలసిరాక మానసిక అశాంతి. అధిక వ్యయము ఆరోగ్య భంగము కల్గును. రాహుకేతువుల సంచారము చాలా వరకు వ్యతిరేక ఫలితములిచ్చును.

భయాందోళనలు, అనవసర త్రిప్పట, వృథా వ్యయ ప్రయాసలు, కుటుంబంలో స్పర్థలు, మానసిక అశాంతి, ఉద్యోగ వృత్తి, వ్యాపారాదులలో సమస్యలు ప్రతి పనికి ఆటంకములు, ఆప్తులతో విభేదములు స్థానచలనం, ధనాభావము కల్గును. కేతువు షష్టమ స్థాన సంచారము కొంత అనుకూలమగును. అపరిష్కృత సమస్యలు పరిష్కారమగును. సమయ స్ఫూర్తితో తీసుకునే నిర్ణయములు మంచి ఫలితము నీయగలవు, ఆదాయ వృద్ధి ఉండును. రాజకీయములలో రాణించగలరు. విద్యార్థులు ఉత్తీర్ణత సామాన్యముగా ఉండును. శివారాధన, దత్త పారాయణ, శనికి, తైలాభిషేకము జరిపించిన ఉపశమనము కల్గి శుభము పొందుదురు.



# నవంబర్ NOVEMBER — 2025 — డిసెంబర్ DECEMBER

| | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 30 | 2 | 9 | 16 | 23 | SUN ఆది | | 7 | 14 | 21 | 28 |
| | 3 | 10 | 17 | 24 | MON సోమ | 1 | 8 | 15 | 22 | 29 |
| | 4 | 11 | 18 | 25 | TUE మంగళ | 2 | 9 | 16 | 23 | 30 |
| | 5 | 12 | 19 | 26 | WED బుధ | 3 | 10 | 17 | 24 | 31 |
| | 6 | 13 | 20 | 27 | THU గురు | 4 | 11 | 18 | 25 | |
|  | 7 | 14 | 21 | 28 | FRI శుక్ర | 5 | 12 | 19 | 26 | |
| 1 | 8 | 15 | 22 | 29 | SAT శని | 6 | 13 | 20 | 27 | |


OUT DOOR GAMES





GYM & INDOOR GAMES




CALL-9394031222, 9154311971, 9948464199 www.chilukurireal.com | www.pearlpalaceresort.com


# పోటు స్థలములు - వాటి ఫలితములు

## తూర్పు ఈశాన్య పోటు





స్థలము, గృహము యొక్క తూర్పు ఈశాన్యమునకు ఎదురుగా రోడ్డు వచ్చినచో దీనిని తూర్పు ఈశాన్య పోటు అంటారు. ఈ స్థలము నందు గృహము నిర్మించి నివసించు వారి సంతతి విద్యావంతులు గాను, ధనవంతులు గాను, కీర్తి ప్రతిష్టలతో ఉంటారు.

## ఉత్తర ఈశాన్య పోటు





స్థలము, గృహము యొక్క ఉత్తర ఈశాన్యమునకు ఎదురుగా రోడ్డు వచ్చినచో దీనిని ఉత్తర ఈశాన్య పోటు అంటారు. ఈ స్థలము నందు గృహము నిర్మించి నివసించు వారు సిరి సంపదలతో, ఆర్థికముగా సంతృప్తికరముగా ఉంటారు.

## పశ్చిమ వాయువ్య పోటు





స్థలము గృహము యొక్క పశ్చిమ వాయువ్యమునకు ఎదురుగా రోడ్డు ఉన్నచో దీనిని పశ్చిమ వాయువ్య పోటు అంటారు. ఈ పోటు చాలా మంచిది. వాయవ్యకు, కళారంగము నందున్న వారికి, రాజకీయ నాయకులకు సంతృప్తి కరముగా ఉంటుంది. ఆర్థికముగా ఉన్నత స్థితిలో ఉంటారు. సంఘములో గౌరవ ప్రతిష్టలు పొందుతారు.

## ఉత్తర వాయువ్య పోటు





స్థలము, గృహము యొక్క ఉత్తర వాయువ్యమునకు ఎదురుగా రోడ్డు వచ్చినచో దీనిని ఉత్తర వాయువ్య పోటు అంటారు. అందు నివసించు వారికి వ్యాపారము నందు నష్టములు, మానసిక అశాంతి, కోర్టు వివాదములు, ఐరుగుపొరుగు వారితో కలహములు ఏర్పడతాయి.

## దక్షిణ నైఋతి పోటు





స్థలము, గృహము యొక్క దక్షిణ నైఋతికి ఎదురుగా రోడ్డు వచ్చినచో దీనిని తూర్పు ఈశాన్య పోటు అంటారు. అందు నివసించు వారికి ఊహించని ఇబ్బందులు ఎదుర్కొంటు, ఆర్థిక బాధలు కలుగుతాయి.

## పశ్చిమ నైరుతి పోటు





స్థలము, గృహము యొక్క పశ్చిమ నైఋతికి ఎదురుగా రోడ్డు ఉన్నచో దీనిని పశ్చిమ నైఋతి పోటు అంటారు. అందు నివసించు స్త్రీలు అనారోగ్యముతో బాధపడతారు. ఆర్థికముగా ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. అధికార వర్గము ల ద్వారా ఇబ్బందులు కలుగుతాయి.

## తూర్పు ఆగ్నేయ పోటు




స్థలము, గృహము యొక్క తూర్పు ఆగ్నేయమునకు ఎదురుగా రోడ్డు వచ్చినచో దీనిని తూర్పు ఆగ్నేయ పోటు అంటారు. అందు నివసించు స్త్రీలకు, పిల్లలకు అనారోగ్యము, ఆర్థిక నష్టములు, అగ్ని ప్రమాదములు జరుగవచ్చును.

## దక్షిణ ఆగ్నేయ పోటు




స్థలము, గృహము యొక్క దక్షిణ ఆగ్నేయమునకు ఎదురుగా రోడ్డు వచ్చినచో దీనిని దక్షిణ ఆగ్నేయ పోటు అంటారు. అందు నివసించు వారు మంచి ఆరోగ్యముతో ఉంటారు. ఆర్థిక ఇబ్బందులు ఉండవు. ఇతరులపై పెత్తనం చెలాయించువారుగా ఉంటారు.

### దైవ ప్రార్థన

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ విఘ్నేశ్వరుని ధ్యానము
సర్వ విఘ్నహరం దేవం సర్వసిద్ధి ప్రదాయకం!
పార్వతీ ప్రియ పుత్రాయ గణేశాయ నమోనమః!!
శ్రీ సరస్వతీదేవి ధ్యానము
సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణీ!
విద్యారంభం కరిష్యామి, సిద్ధిర్భవతు మే సదా!!
పద్మ పత్ర విశాలాక్షీ పద్మకేసరవర్ణినీ!
నిత్యం పద్మాలయా దేవి సామాంపాతు సరస్వతీ!!
శ్రీ లక్ష్మీదేవి ధ్యానము
లక్ష్మీం క్షీరసముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీం
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురాం!
శ్రీ మన్మంద కటాక్ష లబ్ధవిభవ బ్రహ్మేంద్ర గంగాధరాం
త్వాం త్రైలోక్యకుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్!!

## దేవుని ప్రదక్షిణ

1. దేవాలయానికి వెడినప్పుడు మూడుసార్లు ప్రదక్షిణ చెయ్యవలెను. 2. ముందుగా నమస్కరణ చేసుకుంటే మూడు సార్లు తిరగవలెను. 3. వచ్చినదిలో ఇంటి వ్యవహారంగాని, లేక వ్యాపారం గురించిగాని, ఇతర విషయాలనుగాని తలుచుకోకుండా దేవుణ్ణి మాత్రమే తలుచుకోవలెను. 4. ఏ దేవాలయానికి వెళ్ళినా, ఏ దేవుణ్ణి చూసినా తన ఇష్టదైవంగా భావించుకుంటూ ప్రార్థన చెయ్యడం తప్పు లేదు. 5. దేవుని దర్శనం అయిన తరువాత కనీసం అయిదు నిముషములైనా ధ్యానం చెయ్యవలెను. 6. సాష్టాంగ నమస్కారం చేసేవారు స్వామికి ఎదురుగా చెయ్యరాదు. 7. ధ్వజస్తంభానికి మూల స్థానానికి మధ్యలో ఉత్తరాముఖంగా సాష్టాంగ నమస్కారం చెయ్యవలెను.